కథ

# ముద్దు

ఆకునూరి మురళీకృష్ణ

నిక్కర్ల లోంచి ఫ్యాంట్ల లోకి మారుతున్న వయసు.

జుట్టుని చక్కగా నిలబడేలా దువ్వుకోవడం, బట్టలు నలగకుండా అందంగా వుండేలా చూసుకోవడం, అద్దం ముందు గంటల తరబడి గడపడం వీట న్నింటితో పాటు నాకెంతో ఇష్టమైన విషయాల్లో ముఖ్యమైనది శ్రీలక్ష్మితోటి గడపడం!

శ్రీలక్ష్మి మా పక్కింట్లో వుంటోంది.

బహుశా వాకంటే మూడో వాలుగో ఏళ్లు పెద్దమకుంటాము. తెల్లగా పొడుగ్గా, చాలా అందంగా వుంటుంది. ముఖ్యంగా ఆమె వవ్వుతుంటే అలాగే చూస్తుండి పోవాలని పిస్తుంది వాకు.

వాకు కవిత్వం తెలీదు కానీ, ఆమె పెదవులు అచ్చం గులాబీ రేకులంత స్వచ్ఛంగా, సుకుమారంగా వుంటాయి. అందుకే ఆమె వవ్వంటే అంత ఇష్టం వాకు.

కేవలం ఆమె అందం మాత్రమే కాదు... ఆమె వడకా, మాట తీరూ వాకెంతగానో వచ్చుతాయి. అందుకే ఆమెతో గంటల తరబడి గడపాలని పిస్తుంది.

ఆమె చాలా తెలివైంది కూడాను. వాకు రోజూ ఇంగ్లీషు, లెక్కలు చెప్తుంది. పాఠం చెప్పేటప్పుడు వివులంగా, స్పష్టంగా ఆమె చెప్పే తీరూ ఎంతటి కఠినమైన పాఠాలనైనా ఇట్టే అర్థమయ్యేలా చేస్తాయి వాకు.

రోజూ ఉదయం పాఠాలు చెప్పించుకోవడం, సాయంత్రం పెరట్లో కూర్చొని ఆమెతో కబుర్లు చెప్పడం, నా దిన చర్యలో భాగం.

ఆమెని 'టీచర్' అని కానీ, వాకంటే పెద్ద అని 'గారూ' అని సంబోధించడం కానీ చేయను. శ్రీలక్ష్మి అని పేరు పెట్టే పిలుస్తాను.

'బొడ్డు కోసి పేరు పెట్టినట్లు ఏమిటా పిలవడం?' అని అమ్మ అస్తమానూ వన్ను తిడుతూనే వుంటుంది.

అయినా వేన అలాగే పిలుస్తాను. అలా పిలుస్తుంటే వాకు కొంచెం గర్వంగా కూడా వుంటుంది.

అయితే, వాలుగు రోజులుగా శ్రీలక్ష్మి తోటి గడవడం నాకు పెద్దగా ఆనందాన్నివ్వడం లేదు. అందుకు కారణం పట్నం నుంచి వచ్చిన వాళ్ల రవి బావ.

* * *

రవి బావ కూడా అందంగా వుంటాడు. చక్కటి నొక్కు నొక్కుల జుట్టు, పెద్ద కళ్లు, ఒత్తైన మీసాలు, శ్రీలక్ష్మి లాగే అందంగా వవ్వుతాడు.

శ్రీలక్ష్మి పక్కన వున్నప్పుడు అతను నవ్వే నవ్వు కూడా ఇంకా అందంగా వుంటుంది. కానీ వాకెందుకో పెద్దగా వచ్చదు.

రవి బావ వచ్చినా కూడా వేను శ్రీలక్ష్మి వాళ్లింటికి పాఠాలు చెప్పించుకోవడానికి వెళ్లడం, సాయంత్రం కబుర్లు చెప్పడానికి వెళ్లడం మానలేదు. కానీ ఎందుకో ఎక్కువ ఆనందంగా లేదు.

వాకు పాఠం చెబుతున్నప్పుడు పక్క గది లోంచో, కిటికీ లోంచో చూస్తూ రవి బావ అదో రకంగా నవ్వుతాడు. శ్రీలక్ష్మికి ఏవో సైగలు చేస్తాడు. వాకెందుకో అప్పుడు శ్రీలక్ష్మి నవ్వక పోతే బావుండునని పిస్తుంది. కానీ, కనీ కనపడనట్లుగా కళ్లతో నవ్వుతుంది శ్రీలక్ష్మి.

ఒక్కో సారి తను కూడా వచ్చి పక్కన కూర్చొని పాఠాలు మధ్య మధ్యలో చెప్పే వాడు.

సాయంత్రాలైతే అతను కూడా మాతోటే ఉండేవాడు.

నన్ను పట్టించుకోకుండా శ్రీలక్ష్మితోనే కబుర్లు చెప్పే అతన్ని చూస్తుంటే ఒళ్లు మండిపోయేది వాకు. శ్రీలక్ష్మి వేను బోర్ ఫీలవకుండా మధ్యలో రెండు మూడు మాటలు నాతో మాట్లాడినా వాకు కోపం పోదు.

అతను వెళ్లిపోయే వరకూ వాళ్లింటికి వెళ్లకూడదనుకున్నాను కానీ, శ్రీలక్ష్మి ఏమన్నా అనుకుంటుందని వెళ్లక తప్పడం లేదు.

ఆ రోజు సాయంత్రం రవి బావ మర్నాడు వెళ్లిపోతాడని శ్రీలక్ష్మి చెప్పింది.

వాకు చాలా ఆనందంగా అనిపించింది. ఆ ఆనందంలో రోజూ కంటే అతనితో ఎక్కువ మాట్లాడేశాను. కానీ వాళ్లే చాలా తక్కువగా మాట్లాడారు. ఆ రోజు రాత్రి కూడా నాకు ఎంతో ఆనందంగా వుంది.

భోజనం చేసి పెరట్లో చెట్ల మధ్య తిరుగుతున్నాను.

వెన్నెల చల్లగా కురుస్తోంది. గాలి నెమ్మదిగా వీస్తూ ఆహ్లాద కరంగా వుంది.

మనక వెన్నెల్లో పక్కింటి పెరట్లో నన్న జాజి పందిరి కింద సిమెంట్ చప్టామీద కూర్చొని కనిపించేరు శ్రీలక్ష్మి, రవి బావ.

ఇంకా అక్కడ కూర్చొని ఏం చేస్తున్నారు అనుకుంటూ చూశాను.

ఇద్దరూ నెమ్మదిగా కబుర్లు చెప్పకుంటున్నారు.

రవి బావ ఏదో చెబుతూ శ్రీలక్ష్మి చేతుల్ని తవ చేతుల్లోకి తీసుకున్నాడు.

వెన్నెల్లో శ్రీలక్ష్మి చాలా అందంగా వుంది.

అతను చెప్పిన దానికి ఆమె నవ్వుతూనే కళ్లు దించుకొని తల అడ్డంగా ఊపుతోంది.

రవి బావ ఆమె గడ్డం పట్టుకుని తల పైకెత్తాడు.

నెమ్మదిగా ముందుకు వొంగి ఆమె బుగ్గల మీద 'ముద్దు' పెట్టుకున్నాడు.

తర్వాత ఆమె ముఖాన్ని తవ రెండు చేతుల్లోకి తీసుకుని పెదాలని తవ పెదవులతో మూస్తూ 'ముద్దు' పెట్టుకున్నాడు.

ఆ దృశ్యం చూస్తుంటే వాకు ఏమిటోలా అనిపించింది.

శ్రీలక్ష్మి మీద చాలా కోపం వచ్చింది. అతనలా 'ముద్దు' పెట్టుకుంటుంటే మాట్లాడకుండా ఎందుకు ఊరుకొంది?

ఆ రోజు రాత్రి వాకు నిద్ర పట్టలేదు.

శ్రీలక్ష్మిని రవి బావ 'ముద్దు' పెట్టుకోవడమే పదే పదే గుర్తొచ్చింది. వాకు ఈ సారి రవి బావ మీద కోపం వచ్చింది.

'శ్రీలక్ష్మిని రవి బావ కాకుండా వేను ముద్దు పెట్టుకుంటే ఎంత బావుండేది?' అనిపించసాగింది.

* * *

'నాకు ముద్దు కావాలి' మర్నాడు శ్రీలక్ష్మితో అన్నాను.

శ్రీలక్ష్మి ఒక్క నిమిషం తవేం విందో అర్థం కానట్లు విచిత్రంగా చూస్తూ 'ఏమిటీ?' అంది.

'అవును! వేను నిన్ను ముద్దు పెట్టుకుంటాను' అన్నాను.

'ఏమిటా మాటలు? తప్పు అంది శ్రీలక్ష్మి కోపంగా.

ఏం? విన్న రాత్రి మీ రవి బావ విన్ను నన్న జాజి పందిరి కింద ముద్దు పెట్టుకోలేదా? వేను పెట్టుకుంటే తప్పేంటి?' రోషంగా అడిగాను.

ఆమె ఏదో చెప్పబోయింది.

'వాకు విన్ను అతను ముద్దు పెట్టుకోవడం అస్సలు ఇష్టం లేదు. నువ్వు ఎందుకు ఊరుకు



న్నావు?' మరింత కోపంగా అడిగాను.

నా కళ్లల్లో నాకు తెలియ కుండానే నీళ్లు వచ్చేశాయి.

'నీకు నేనంటే ఇష్టం లేదు. రవి బావంటేనే ఇష్టం. అంతేనా?' ఏడుస్తూనే అన్నాను.

ఆమె నా దగ్గరికి వచ్చి నా చేతి మీద చెయ్యేసి నెమ్మదిగా చెప్పింది.

'రవి బావ ఎంతో కష్టపడి పట్నంలో పెద్ద ఉద్యోగం సంపాదించాడు. ఆ విషయం చెప్పడానికే వచ్చాడు. పైగా అతను నాకు బావ కూడా కాబట్టి అందుకే ముద్దు పెట్టుకున్నాను.

'మరి నన్నెందుకు ముద్దు పెట్టుకోవు?

'నువ్వు కూడా ఇంకా బాగా చదివి స్కూల్లో ఫస్టు వస్తే నిన్నూ ముద్దు పెట్టుకుంటాను.'

'తప్పకుండా పెట్టుకుంటావా?' అడిగాను.

'తప్పకుండా' నా చేతిలో చెయ్యేసి చెప్పింది.

* * *

ఎలాగైనా శ్రీలక్ష్మి చేత ముద్దు పెట్టించుకో వాలి...

పంతంగా పట్టుదలగా చదవ సాగాను.

స్కూల్లో ఫస్ట్ వస్తే శ్రీలక్ష్మి నన్ను ముద్దు పెట్టుకుంటుంది. నేనూ రవి బావలా గర్వంగా నవ్వొచ్చు.

రోజూ ఆమెతో పాఠాలు చెప్పించుకోవడం, కబుర్లు చెప్పడం, ఆమె అందమైన నవ్వు చూడటం మళ్లీ మామూలై పోయింది. శ్రద్ధగా చదివి పరీక్షలు బాగా రాశాను.

'తప్పకుండా స్కూల్ ఫస్ట్ వస్తుంది' గర్వంగా అన్నాను శ్రీలక్ష్మితో.

* * *

'వచ్చే నెలలో శ్రీలక్ష్మి పెళ్లిట' అమ్మ చెప్పింది.

'నిజమా?' అన్నాను.

అమ్మ వివరాలు చెప్పింది. పెళ్లి కొడుకు ఎవరో కాదు, వాళ్ల రవి బావ...

ఆ రోజు నాకు చాలా బాధగా అనిపించింది. ఎవరికీ తెలియకుండా పెరట్లో కూర్చొని చాలా సేపు ఏడ్చాను.

శ్రీలక్ష్మి పెళ్లై వాళ్ల రవి బావ సొంతమై పోతుం దన్న మాట?

నాకు ఆమె మీద చాలా కోపం వచ్చింది. వాళ్ల రవి బావని పెళ్లి చేసుకోబోతూ కూడా నేనంటే ఇష్టమని ఎలా చెప్పింది?

స్కూల్లో ఫస్ట్ వస్తే నన్ను ముద్దు పెట్టుకుంటా నని అబద్ధం ఎలా చెప్పింది?

నాకు ఆమెతో మాట్లాడ బుద్ధేయడం లేదు. వాళ్లింటికి వెళ్లడం మానేశాను. అయినా ఆమె మాత్రం నేను కనపడి నప్పుడల్లా నవ్వుతూనే వుంది. నేను మాత్రం నవ్వడం లేదు.

* * *

పెళ్లి పనులు వేగంగా జరిగి పోతున్నాయి.

పెళ్లి రోజు వచ్చేసింది.

సరిగ్గా ఆ రోజు ఉదయం పేపర్లో మా రిజల్ట్స్ వచ్చాయి.

నాకు స్కూల్ ఫస్ట్ రావడమే కాదు, స్టేట్ ర్యాంక్ కూడా వచ్చింది!

స్కూల్లోనూ, ఇంట్లోనూ అంతా నన్ను ఆకాశా నికి కెత్తేశారు. అయినా... నాకు పెద్ద సంతోషం కలగ లేదు.

'వెళ్లి శ్రీలక్ష్మికి చెప్పిరా' అని అమ్మ చెప్పడంతో, ఇష్టం లేక పోయినా వెళ్లేను.

నేను వెళ్లే సరికి శ్రీలక్ష్మితో, ఆమె స్నేహితురా ళ్లతో, రవి బావ కబుర్లు చెబుతూ నవ్వుతున్నాడు.

పేపరు పట్టుకెళ్లి గుమ్మంలో నిల్చున్న నన్ను చూసి నవ్వుతూ నా దగ్గిరి కొచ్చింది శ్రీలక్ష్మి. పెళ్లి కూతురి అలంకణలో ఆమె మరింత అందంగా వుంది.

కాళ్లకి పారాణి, చేతులకి గోరింటాకు, చేతుల నిండా గాజులు, పెదవులపై అదే చిరునవ్వు...నా కిష్టమైన నవ్వు. అలాగే చూస్తుండి పోయాను.

వెరీ గుడ్. మాట నిలబెట్టుకున్నావన్న మాట.' ఆప్యాయంగా నా చేతి మీద చెయ్యి వేసి అంది.

నేను రోషంగా చూశాను.

ఆమె నవ్వుతూ నా తల మీద చెయ్యి వేసి ప్రేమగా నిమిరి ముందుకు వంగి నా నుదుటి మీద సుతారంగా ముద్దు పెట్టుకుంది!

'నువ్వు ఇంకా ఎంతో ఎత్తుకి ఎదగాలి... ఎన్నో సాధించాలి' అంది.

ఆ స్పర్శకి నా కళ్లలో నీళ్లు తిరిగాయి. మనసు గాల్లో దూది పింజలా తేలి పోతున్నట్లనిపించింది. నేను ఊహించిన దాని కన్నా ఈ 'ముద్దు' రుచి ఎన్నో రెట్లు బావున్నట్లని పించింది.

నా కిప్పుడు రవి బావ మీదే కాదు, ఎవరి మీదా కోపం లేదు.

ప్రపంచాన్నే జయించినంత ఆనందంగా వుంది.